

ఫైనాన్స్ హబ్‌గా అమరావతి..

# టుడే

## మాచర్ల తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

సంప్రదించండి 99122 51878



సంపుటి : 01 , సంచిక : 132 , శనివారం 24 -01-2026, పేజీలు : 4, వెల: రూ 2 , ఎడిటర్ : యరగొర్ల హరికృష్ణ , పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్


# జనగణనకు రంగం సిద్ధం..

## ఏప్రిల్ 1 నుంచి తొలిదశ.

- జనగణనకు రంగం సిద్ధమైంది.
- దేశ వ్యాప్తంగా రెండు దశల్లో జనగణన చేపట్టాలని
- ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే
- .జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది.

ఢిల్లీ, జనవరి 23: దేశ వ్యాప్తంగా జనగణనక రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్(వీశీఎఱ ప్రశీజవతీఅఎవత్) గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది.కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో




వివరాలు 2 లో

# అమరావతి రైతులకు గుడ్ న్యూస్



వివరాలు 2 లో


14 గ్రామాలకు చెందిన 90 మంది రైతులకు ఈరోజు ప్లాట్ల కేటాయింపు

ఈ-లాటరీ పద్ధతి ద్వారా ప్లాట్ల కేటాయింపు

ఉండవల్లిలో మెట్ట భూములు ఇచ్చిన రైతులకు కూడా ప్లాట్ల కేటాయింపు

# డ్రైవింగ్ లైసెన్స్‌లో అడ్రస్ మార్చాలా?..

## ఆన్‌లైన్‌లో సులభంగా చేసుకోండిలా!




వివరాలు 2 లో

ఆన్‌లైన్‌లో సులభంగా డ్రైవింగ్ లైసెన్స్ చిరునామా మార్పు

రాష్ట్రం మారితే పాత ఆర్టీవో నుంచి ఎన్‌వోసీ తప్పనిసరి

పరివహన్ సేవా పోర్టల్ ద్వారా దరఖాస్తు ప్రక్రియ

# అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మారుస్తాం సీఎం చంద్రబాబు

వివరాలు 2 లో



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 233, 234వ ఎస్‌ఎల్‌బీసీ సమావేశం జరిగింది.

ఏపీ సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

అమరావతి, జనవరి23 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు(జవీ జష్ట్రుఱఅతీఖఎఱఎబ చీఖఱఅఎబ) అధ్యక్షతన 233, 234వ ఎస్‌ఎల్‌బీసీ సమావేశం శుక్రవారం జరిగింది. ఏపీ సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు.ఒన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యం..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడించారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని.. అప్పుడే అన్నిరంగాల్లో వారు

# నకిలీ కరెన్సీ నోట్ల కలకలం



వివరాలు 2 లో

సా: విశాఖ రైల్వే స్టేషన్‌లో నకిలీ కరెన్సీ నోట్లు కలకలం రేపాయి. విశాఖ జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు యువకుల వద్ద నకిలీ నోట్లు గుర్తించారు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన సునీల్, ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన నితీశ్ కుమార్ వద్ద రూ.200 నకిలీ నోట్లను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. నకిలీ నోట్ల విలువ రూ.3,32,200 ఉంటుందని పోలీసులు వెల్లడించారు

# ఏపీ విద్యా రంగంలో సరికొత్త శకం..

## కేంబ్రిడ్జి వర్సిటీతో విద్యా కూటమి!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచప్రఖ్యాత కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంతో (ఖఖ) భాగస్వామ్యం కుదుర్చుకోవాలని నిర్ణయించడం ద్వారా రాష్ట్ర విద్యా ముఖచిత్రాన్ని మార్చేందుకు రంగం సిద్ధమైంది. దీని ద్వారా ఉమ్మడి పరిశోధనలు, ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా నూతన కరిక్యులమ్ రూపకల్పన వంటి అంశాల్లో ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా గ్లోబల్ లెవల్ నాలెడ్జ్ పొందేలా ఈ ఒప్పందం మార్గనిర్దేశం చేయనుంది.



వివరాలు 2 లో

# జనగణనకు రంగం సిద్ధం.. ఏప్రిల్ 1 నుంచి తొలిదశ..

ఢిల్లీ, జనవరి 23: దేశ వ్యాప్తంగా జనగణనక రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్(వీశీఎఱ ప్తశీజవతీఅఎవత్) గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది.కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి(ఝూర్వ ఝవఅంబం ×అఎఖు) చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

# అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మారుస్తాం: . సీఎం చంద్రబాబు

అమరావతి, జనవరి23 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు(జవీ జష్ట్రుఅఎతీఝఎఖఎబ చీఖఱఎబ) అధ్యక్షతన 233, 234వ ఎస్ఎల్‌బీసీ సమావేశం శుక్రవారం జరిగింది. ఏపీ సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు.ంన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యం..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడించారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని.. అప్పుడే అన్నిరంగాల్లో వారు ఎదుగుతారని చెప్పుకొచ్చారు. వారికోసం ప్రభుత్వం చేయాల్సింది చేస్తోందని.. బ్యాంకర్ల వైపు నుంచీ సహకారం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని.. పేద, ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలని సూచించారు. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. బ్యాంకులతో సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వివరించారు.టిడ్కో ఇళ్లకు రుణాలు ఇవ్వాలి..ఇటీవలే 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని.. సంబంధిత నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు సీఎం. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే.. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. టిడ్కో ఇళ్ల విషయంలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లు అంగీకరించడం లేదని తెలిపారు.15 రకాల ఛార్జీలు వేస్తున్నారు..ఈ సమస్య పరిష్కారానికి తమ వైపు నుంచి ప్రయత్నిస్తున్నామని.. బ్యాంకర్లు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలన్నారు. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని.. వైసీపీ ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించిందని ప్రస్తావించారు. ఇప్పుడీ భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెడితే బాగుంటుందేమో ఆలోచించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏపీ విద్యా రంగంలో సరికొత్త శకం.. కేంబ్రిడ్జి వర్సిటీతో విద్యా కూటమి!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచప్రఖ్యాత కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంతో (ఖఖ) భాగస్వామ్యం కుదుర్చుకోవాలని నిర్ణయించడం ద్వారా రాష్ట్ర విద్యా ముఖచిత్రాన్ని మార్చేందుకు రంగం సిద్ధమైంది. దీని ద్వారా ఉమ్మడి పరిశోధనలు, ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా నూతన కరిక్యులమ్ రూపకల్పన వంటి అంశాల్లో ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా గ్లోబల్ లెవల్ నాలెడ్జ్ పొందేలా ఈ ఒప్పందం మార్గనిర్దేశం చేయనుంది.ఈ నూతన విద్యా విధానంలో భాగంగా ముఖ్యంగా 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్‌లైన్ కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. కేవలం విద్యార్థులకే కాకుండా, ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్‌ను కూడా నిర్వహించబోతున్నారు. దీనివల్ల బోధనలో ఆధునిక మెళకువలు అందుబాటులోకి వస్తాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా అంతర్జాతీయ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లను తమ విద్యా దశలోనే పొందే సువర్ణావకాశం దీనివల్ల లభిస్తుంది.పాఠశాల విద్యతో పాటు ఉన్నత విద్యా రంగంలోనూ కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆంధ్ర యూనివర్సిటీ (ూఖ), ఐఐటీ తిరుపతి వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలతో పాటు రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల్లో కేంబ్రిడ్జి వర్సిటీ భాగస్వామ్యంతో ప్రత్యేక కోర్సులను నిర్వహించనున్నారు. సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను అందించడం ద్వారా వారికి గ్లోబల్ జాబ్ మార్కెట్‌లో మెరుగైన అవకాశాలు లభిస్తాయి. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఇది ఒక గొప్ప వరంగా మారనుంది.

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కేంబ్రిడ్జి వర్సిటీ వైస్ ఛాన్సలర్‌తో భేటీ అయి ఈ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ చర్చల అనంతరం రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచడానికి అవసరమైన కార్యాచరణను ఖరారు చేశారు. ఈ చారిత్రాత్మక ఒప్పందం ద్వారా ఏపీ విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే ఈ ఒప్పందం కార్యరూపం దాల్చి రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి రానుంది.

# అమరావతి రైతులకు గుడ్ న్యూస్

రాజధాని అమరావతి ప్రాంత రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. అమరావతి ప్రాంత రైతులకు ఈరోజు ప్లాట్ల కేటాయింపు జరగనుంది. గతంలో మాదిరిగానే ఈ-లాటరీ విధానంలో ప్లాట్ల కేటాయించబోతున్నారు. దీనికి సంబంధించి సీఆర్డీఏ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈరోజు మొత్తం 14 గ్రామాలకు చెందిన 90 మంది రైతులకు 135 ప్లాట్లు కేటాయించనున్నారు. ఈ-లాటరీని ఈ రోజు ఉదయం 11 గంటలకు రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించనున్నారు. అలాగే, ఉండవల్లిలో మెట్ట భూములు ఇచ్చిన రైతులకు కూడా ప్లాట్లు ఇవ్వనున్నారు. అక్కడి 201 మంది రైతులకు మొత్తం 390 ప్లాట్లు కేటాయించనున్నారు. ఉండవల్లి రైతుల కోసం మధ్యాహ్నం 3 గంటలకు ఈ-లాటరీ నిర్వహిస్తారు. మరోవైపు, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూనే, మరోవైపు భవిష్యత్ అవసరాలు, విస్తరణ కోసం భూ సేకరణ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో రైతులకు ప్లాట్ల కేటాయింపు జరగడం అమరావతి అభివృద్ధిలో మరో కీలక అడుగుగా భావిస్తున్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్‌లో అడ్రస్ మార్చాలా?.. ఆన్‌లైన్‌లో సులభంగా చేసుకోండిలా!

ఉద్యోగం, వ్యాపారం లేదా ఇతర కారణాలతో స్వస్థలం నుంచి వేరే ప్రాంతాలకు వలస వెళ్లడం సర్వసాధారణం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి చాలామంది హైదరాబాద్‌లో స్థిరపడుతుంటారు. అయితే, పాత చిరునామాతో ఉన్న డ్రైవింగ్ లైసెన్స్‌ను కొత్త చిరునామాకు మార్చుకోవడంలో చాలామంది అశ్రద్ధ చూపుతారు. మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్‌పై ప్రస్తుత నివాస చిరునామా ఉండటం తప్పనిసరి. ఈ ప్రక్రియను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ 'పరివహన్' పోర్టల్ ద్వారా ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే సులభతరం చేసింది.

చిరునామా మార్పు కోసం దరఖాస్తుదారులు ముందుగా పరివహన్ సేవా (జూఖతీఅఋష్ఠుఅ.ప్తశీజ.ఱఅ) వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అక్కడ 'ఆన్‌లైన్ సర్వీసెస్' విభాగంలో 'డ్రైవింగ్ లైసెన్స్ సంబంధిత సేవలు' ఎంచుకోవాలి. అనంతరం, తాము నివసిస్తున్న రాష్ట్రాన్ని (ఉదాహరణకు తెలంగాణ) ఎంపిక చేసుకుని, 'చేంజ్ ఆఫ్ అడ్రస్' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. డీఎల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేశాక, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి, నిర్ణీత రుసుమును ఆన్‌లైన్‌లో చెల్లించాలి.ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మారినప్పుడు (ఉదా: ఏపీ నుంచి తెలంగాణకు) పాత ఆర్టీవో కార్యాలయం నుంచి నిరభ్యంతర పత్రం (చీూజ) తీసుకోవడం తప్పనిసరి. దరఖాస్తుతో పాటు ఫామ్ 33, ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ పత్రం (ఆధార్, పాస్‌పోర్ట్, కరెంట్ బిల్లు వంటివి), ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పీయూసీ సర్టిఫికెట్ వంటివి సమర్పించాల్సి ఉంటుంది. ఈ ఆన్‌లైన్ విధానం వల్ల ఆర్టీవో ఆఫీసు చుట్టూ తిరిగే అవసరం లేకుండానే ప్రజలు తమ డ్రైవింగ్ లైసెన్స్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు

# ప్రజలకు ఇచ్చిన హామిలన్ని నెరవేర్చాం

- ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగనిలిపెందుకు చంద్రబాబు నాయుడు తపిస్తున్నారు
- సింగరాయకొండలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్వామి

. (సింగరాయకొండ జనవరి 23 టుడేమాచర్లన్యూస్)

ఎన్నికలముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత హామీలన్ని నెరవేర్చా మని రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖమంత్రి డోలా బాల విరాంజనేయస్వామి అన్నారు.ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డితో కలిసి సింగరాయకొండ పట్టణంలోనూతన కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ మరియు పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ భవనం, సీసీ రోడ్లను శుక్రవారం ప్రారంభోత్సకార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపెందుకు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త పిస్తున్నాడని అని అన్నారు.ఈ కార్యక్రమాలల్లో రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు







# థాంక్యూ పవనన్నా...

## నీ మాటలే నాకు బలం: మంత్రి నారా లోకేశ్

- నేడు నారా లోకేశ్ పుట్టినరోజు
- శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- విద్యా, ఐటీ రంగాల్లో లోకేశ్ చేస్తున్న కృషిని కొనియాడిన పవన్
- "పవన్ అన్న" అంటూ ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలియజేసిన లోకేశ్

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టగా, అందుకు లోకేశ్ వినమ్రంగా స్పందించి ధన్యవాదాలు తెలియజేశారు.

ఇవాళ (జనవరి 23) మంత్రి లోకేశ్ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్ర విద్యా వ్యవస్థలో భావి తరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడంలో లోకేశ్ గారు ముందున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం కల్పిస్తూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు కృషి చేస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు ఆయనకు భగవంతుడు మరింత శక్తిని, సుఖసంతోషాలను అందించాలని ప్రార్థిస్తున్నాను" అని పవన్ పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ శుభాకాంక్షలపై నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ ఆత్మీయ శుభాకాంక్షలకు, ప్రోత్సాహానికి చాలా ధన్యవాదాలు పవన్ అన్న. మీ ప్రోత్సాహకర మాటలు నా సంకల్పానికి మరింత బలాన్నిచ్చాయి. అర్థవంతమైన విద్యా సంస్కరణలు, బలమైన పారిశ్రామిక వాతావరణం, మన యువతకు మెరుగైన అవకాశాల కోసం నా కృషిని కొనసాగిస్తాను. మీ ఆశీస్సులు, మార్గనిర్దేశానికి నా కృతజ్ఞతలు" అని తన పోస్టులో పేర్కొన్నారు





టుడే
మాచర్ల తెలుగు దినపత్రిక
ప్రకాశం మార్కాపురం



# వెలుగొండను పూర్తిచేస్తాం
## నల్లమలలో నీరుపారిస్తాం

- జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పుచేశాడు
- మార్కాపురాన్ని జిల్లాచేశాం ఇక వెలుగొండే తరువాయి
- వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యంచేసింది
- త్వరలో రిటైనింగ్ వాల్ పనులుపనులు మొదలు పెడతాం
- పనులు ప్రారంభోత్సవానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వస్తారు
- జలవనరులశాఖమంత్రి నిమ్మల రామానాయుడు







(మార్కాపురంపురం జనవరి 23 టుడే మాచర్లన్యూస్)
వచ్చేయాడాదిలోపు వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి పశ్చిమ ప్రాంతప్రజల ఆకాంక్షను తీర్చి నల్లమలలో నీరు పరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరులశాఖమంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన వెలుగొండ ప్రాజెక్టును సందర్శించి అక్కడ జరుగుతున్న పనునులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండానే పూర్తి చేశామని జాతికి అంకితం చేసి ఇక్కడి ప్రజలను మభ్యపెట్టిందన్నారు.పనులు పూర్తి కాకుండ చుక్క నీరివ్వకుండ జాతికి అంకితం మీవ్వడం జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పుచేసాడని దుయ్యబట్టారు.ఒక వెలుగొండేకాదు రాష్ట్రములోని సాగునీరు ప్రాజెక్టులన్నిటిని వైసీపీ నిర్వీర్యంచేసిందని విమర్శించారు.456 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు సీఎం చంద్రబాబు నాయుడువచ్చి భూమిపూజచేస్తారని తెలిపారు.5ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారనికూటమి ప్రభుత్వం లో 18నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశాంమన్నారు. వైసిపి ప్రభుత్వం 5ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, మేం 50 రోజుల్లోనే చేసి చూపించామని తెలిపారు.ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతాం.ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదుని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం 456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతున్నామని తెలిపారు.నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పేర్కొన్నారు. ఈయన వెంట మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, యర్ర గొండ పాలెం నియోజకవర్గం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, జిల్లాఅధికారులు ఉన్నారు

# రోడ్డు ప్రమాదాలపై అధికారులు దృష్టి సారించాలి

- ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి
- ఉమ్మడి ప్రకాశంజిల్లా కలెక్టర్ రాజాబాబు

(ప్రకాశం జనవరి 23 టుడేమాచర్లన్యూస్)
రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించడం ద్వారా వాటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో రహదారి భద్రత జిల్లా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాటికి దారి తీసిన పరిస్థితులు, నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ .వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 22 ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రహదారి భద్రతకు సంబంధించిన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఈ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నెలరోజులపాటు ప్రత్యేక విజిలెన్స్ ఉండాలన్నారు. స్పీడు గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని గమనించి, పరిమితికి మించిన స్పీడుతో వెళ్తున్న వాహనాలపై జరిమానా విధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాశం జిల్లాలో రోడ్డు భద్రతకు అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు అవసరమైన సత్వర వైద్య సహాయంతో పాటు వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఐరాడ్ యాప్ ను సమర్థంగా వినియోగించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారుల్లో బ్లాక్ స్పాట్స్ పై దృష్టి సారించాలన్నారు. జాతీయ రహదారుల్లోకి సర్వీస్ రోడ్లు కలుస్తున్న చోట ప్రమాదాల నివారణకు మిర్రర్లు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వాహనాలను జాతీయ రహదారులపైనే నిలపకుండా చూసేందుకు ఆయా మార్గాలలో ప్రభుత్వం కల్పించిన వాహనాల నిలుపుదల ప్రదేశాలు, ఇతర సౌకర్యాల గురించి టోల్గేట్ల వద్ద వాహనదారులకు మైకుల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిటిసి సుశీల, మార్కాపురం ఆర్డీవో శ్రీచందన, రోడ్లు భవనాల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ రవి నాయక్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డి.సి.హెచ్.ఎస్. శ్రీనివాస నాయక్, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# ప్రకాశంలో కోలాహలంగా మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

- లోకేష్ నాయకత్వం తెగువ నేటియువతకు స్ఫూర్తన్న మంత్రి స్వామి
- కొండేపిలో పాల్గొన్న మంత్రి స్వామి, మ్యారీటైం బోర్డు చైర్మన్ సత్య
- మిగతా నియోజకవర్గలాలలో కేక్ కటింగ్,రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేలు

(ప్రకాశం జనవరి 23 టుడేమాచర్లన్యూస్)
ఉమ్మడి ప్రకాశంజిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం కోలాహలంగా జరిగాయి.ఈ వేడుకలలో యువత పెద్దసంఖ్యలోపాల్గొన్నారు.ఈ వేడుకలలో భాగంగా కొండేపినియోజకవర్గకేంద్రంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో రాష్ట్ర సచివాలయాలు మరియు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర మ్యారీటైం బోర్డుచైర్మన్ దామచర్లసత్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి స్వామి మాటాడుతూ రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వ తెగువ నేటి యువతకు స్ఫూర్తి ధాయకమన్నారు.రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి లోకేశ్ చేస్తున్న కృషి అనిర్వచనీయన్నారు.అటు ఒంగోలులో జరిగిన కార్యక్రమాలలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ లు పాల్గొన్నారు. కనిగిరి నియోజకవర్గ కేంద్రంలో కనిగిరి ఎమ్మెల్యే ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి భారీ రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బివిఎన్ విజయ్ కుమార్, దర్శి, యర్రగొండ పాలెం నియోజకవర్గ ఇంచార్జిలు గొట్టిపాటి లక్ష్మిల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ తోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు







# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

## – పారిశుధ్య వాహనాలకు రిబ్బన్ కట్ చేసిన ఎంపీ మాగుంట

(ఒంగోలు జనవరి 23 టుడే మాచర్ల న్యూస్)
ఒంగోలు మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ నందు ఒంగోలు నగర పాలక సంస్థ వారి ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నగర మేయర్ గంగాడసుజాత అధ్యక్షతన గురువారం జరిగింది.ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు శాసనసభ్యులు దామాచర్ల జనార్దన్ రావులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పారిశుధ్య పనులకు ఉపయోగించే వాహనాలను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ వెంకటేశ్వర్ రావు ,ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు ,అయినా బత్తిన ఘనశ్యామ్ , తాత ప్రసాద్ ,కోలా ప్రభాకర్ , కొర్రపాటి శ్రీనివాసరావు మరియు కార్పొరేటర్లు పాల్గొన్నారు





# తాళ్లూరి రామారావు కి ఘన సన్మానం

గొట్లగట్టు, టుడే మాచర్ల న్యూస్:

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో 2026 జనవరి 20, 21 తేదీల్లో జాతీయ సదస్సు "ఆచార్య యేండ్లూరి సుధాకర్ సాహిత్యము- సమాలోచన" అనే సదస్సులో పొదిలి బాప్టిస్ట్ పాలెం గ్రామానికి చెందిన తాళ్లూరు రామారావు ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చినారికట్ల గ్రామంలో తెలుగు పండిట్ గా పని చేస్తున్న తాలూరి రామారావు జాతీయ సెమినార్ సభలో ఆయన చదివిన సెమినార్ ఆకట్టుకుంది. సభలో సిమినార్ పత్రాన్ని చదివి వినిపించి నిర్వాహకుల చేత సన్మాన, సత్కారాలు అందుకున్నాడు. వివిధ రాష్ట్రాల నుంచి వైస్ ఛాన్సలర్స్, ప్రొఫెసర్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సాహితీ వేత్తలు సరసన గుర్తింపు పొందడం అభినందనీయమని తోటి ఉపాధ్యాయులు, ఎం.ఈ.ఎఫ్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామస్తులు, విద్యార్థులు తాళ్లూరి రామారావు కు అభినందనలు తెలియజేశారు. ఈ జాతీయ సెమినార్లో ఆచార్య ఇండ్లూరు సుధాకర్ రచించిన "మల్లెముగ్గల గొడుగు", "మాదిగ కథలు విశ్లేషణ" అనే అంశం మీద సెమినార్ పత్రాలును సభలో సమర్పించడమైనది.




# డ్వాక్రా సంఘాల బలోపేతం కొరకు ఈ నారీ, సి ఆర్ పి వ్యవస్థ ఏ పి ఎం బి. గోపీనాథ్.

కొండేపి జనవరి 23 టుడే మాచర్ల న్యూస్

స్వయం సహాయక సంఘాల ను బలోపేతం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నారీ సిఆర్పి వ్యవస్థను కొత్తగా ప్రవేశపెట్టడం జరిగిందని కొండేపి మండల డి ఆర్ డి ఏ వెలుగు ఏపిఎం బి గోపీనాథ్ అన్నారు. కొండేపి మండల వెలుగు కార్యాలయంలో ఈ నారీ, సి ఆర్ పి లకు రెండవ రోజు ఏర్పాటు చేసినటువంటి శిక్షణలో భాగంగా ఆయన మాట్లాడుతూ , శిక్షణ పూర్తయిన తర్వాత ఒక్కొక్క ఈనారికి కేటాయించిన పది సంఘాలు కుటుంబాలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మరియు రుణాలపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ఒకటో తేదీ నుంచి 10వ తేదీ లోపు గ్రూపు సమావేశాలు ఏర్పాటు చేసి ఆ సమావేశాలలోనే ఆర్థిక లావాదేవీలన్నీ నిర్వహించే విధంగా చేసి పుస్తక నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. ప్రతి నెలా అనుబంధం 2 తయారు చేయాలని అన్నారు.

ఈ లావాదేవీలను వివోఏ లు మొబైల్ యాప్ ద్వారా మొబైల్ బుకింగ్ లో నమోదు చేయాలని తెలియజేశారు. ఈ విధముగా నమోదు చేసిన ప్రతి లావాదేవీ కూడా 24 గంటలలో మన డబ్బులు మన లెక్కలు అనే యాప్ యాప్ లోకి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంఘ సభ్యురాలు కూడా వారి సొంత మొబైల్ లో యాప్ ఓపెన్ చేసుకుంటే వారికి సంబంధించినటువంటి లావాదేవీలు కనిపించడమే క కాకుండా వాయిస్ వినే విధంగా రావటం జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన ఈ టెక్నాలజీ వల్ల సంఘంలో ఉన్నటువంటి ప్రతి సభ్యురాలికి తాను చేస్తున్న ప్రతి ఆర్థిక లావాదేవీల పై పూర్తి అవగాహన కలిగి, పారదర్శకత ఏర్పడుతుందని తెలియజేశారు. తద్వారా సంఘాలు అన్నీ కూడా





మరింత బలోపేతం అయ్యేదానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. శిక్షణలో భాగంగా సంఘాలు నిర్వహించేటటువంటి రికార్డులు రాసే విధానంపై శిక్షణ ఇవ్వటం జరిగింది అదేవిధంగా ప్రతి ఈనారి సిఆర్పిల మొబైల్ లో మన డబ్బులు మన లెక్కల యాప్ ఓపెన్ చేయించి ప్రాక్టీస్ చేయించడం జరిగింది. ఈ శిక్షణలో సీసీలు మల్లికార్జున రావు గోవిందమ్మ రామాంజనేయులు రమణమ్మ కోటేశ్వరీలు అదేవిధంగా వివో ఏలు సిఆర్పీలు ఈనారీలు పాల్గొన్నారు.

# వివాహవేడుకలలో పాల్గొన్న దద్దాల పెద్దమాలకొండయ్య

. (సిఎస్ పురం /కనిగిరి జనవరి 23 టుడే మాచర్ల న్యూస్)

సీయస్ పురం మండలం డిజీపేటలో ఊటుకూరి శ్రీకృపారావు,సుజాత కుమారుడు సుకుమార్ వెడ్స్ శిరీష వివాహ వేడుకలు శుక్రవారం వారి స్వగ్రామంలో జరిగాయి. ఈవివాహ వేడుకలకు కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తండ్రి దద్దాల పెద్ద మాలకొండయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దద్దాల నారాయణ తరుపున వారికీ వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మితికాల గురవయ్య,ఓడ లక్ష్మిరెడ్డి,ముత్యాల తిరుపతి రెడ్డి,షేక్ గౌస్, ఊటుకూరి సుదర్శన్,తలమడుగుల ఖాజా, మల్లెబోయిన నరసింహులు,సిపి అంజి,ఎంబడి ప్రవీణ్,బక్క భాగ్యరాజ్,బక్క దేవదానం,ఊటుకూరి కిషోర్,నేదలపల్లి కిరణ్,ఊటుకూరి దేవదానం,బక్క జోసఫ్ తదితరులు పాల్గొన్నారు



# ఉగ్ర ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

## - రక్తదానకార్యక్రమంలో పాల్గొన్న 430 మంది టిడిపి కార్యకర్తలు

. (కనిగిరి, జనవరి 23 టుడేమాచర్లన్యూస్)

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నారాలోకేష్ 43వ జన్మదిన వేడుకలు కనిగిరి ఎమ్మెల్యే,ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ తోపాటు రక్తదానశిభిరాన్ని నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన యువతతో పాటు మహిళలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషంమని చెప్పాలి. రక్తదాన శిబిరానికి విసేష స్పందన లభించింది. ఈకార్యక్రమంలో మొత్తం 430 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ

ఎన్టిఆర్ ట్రస్ట్ తరఫున సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్తదానం చేసిన దాతలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, మానవ సేవే మహత్తర సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి టిడిపి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






# పోలేరమ్మ ఆలయ చైర్మన్ గా ముని శ్రీనివాస్

. పొదిలి జనవరి 23 టుడే మాచర్ల న్యూస్

పొదిలి నగర పంచాయతీలోని పోలేరమ్మ ఆలయ చైర్మన్ గా ముని శ్రీనివాస్ ని నియమించినట్లు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. నాపై నమ్మకంతో ఈ పదవి వచ్చేందుకు సహకరించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి యువనేత కందుల విగ్నేష్ రెడ్డి కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.



# స్వచ్ఛఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి

. (కనిగిరి జనవరి 23 టుడేమాచర్లన్యూస్)

శనివారం ఉదయం కనిగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంజరుగుతుందని మున్సిపాల్ కమిషనర్ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమం పురపాలక సంఘం కార్యాలయం నుండి బొడ్డుచావిడి మరియు గుడ్ మార్నింగ్ టీ షాప్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మానవహారం ద్వారా ప్రతిజ్ఞచేయించబడుతుందన్నారు. ఎంఎస్ఆర్ రోడ్డు నందు మొక్కలు నాటే కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మరియు మునిసిపల్ చైర్మన్ షేక అబ్దుల్ గఫార్ , వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొంటాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చెయ్యాలని ఆయన కోరారు



PRINTED BY OBULASETTY RADHAKRISHNA DASS by YARAGORLA HARI KRISHNA on behalf of YARAGORLA HARI KRIHNA ,printed at and published at 3-23, MARRIPUDI MANDALM KELLAMPALLI ,PRAKSHAM -523240 E mail yaragorlamacharla99@gmail. com mobile 99122 51878